
మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 4 - నవంబర్ - 2026 : పేజీలు 8

ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి ఘన విజయం



- 11పురపాలికల్లో టీడీపీ, బీజేపీ,జనసేన జయకేతనం
- చేజారిన అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్
- శ్రేణుల్లో నూతనోత్సాహం
- అత్యధిక స్థానాలను కైవసం చేసుకున్న కూటమి అభ్యర్థులు

అనంతపురం నవంబర్ 3 మనంన్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా పురపాలికల ఎన్నికల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ఘన విజయం సాధించింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 11 మున్సిపాలిటీలకు, ఒక కార్పొరేషన్ కు ఎన్నికలు జరగగా అందులో 11 మున్సిపాలిటీలను

మిగతా 2లో

మేయర్ రమేష్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్టూర్ రమేష్ (రమేష్ గౌడ్) ఘనవిజయం



అనంతపురం నవంబర్ 3 మనంన్యూస్ : అనంతపురం నగర మేయర్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్టూరు రమేష్ 4407 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించాడు. మేయర్ పీఠాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో చిట్టూరు రమేష్ విజయం సాధించడంతో అనంతపురం నగర రాజకీయాల్లో ఈ ఫలితం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు విజయోత్సాహాలు వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నాయి. నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనపై నూతన మేయర్ ఎలాంటి ప్రాధాన్యత ఇస్తారనే అంశంపై నగరవాసుల్లో ఆసక్తి నెలకొంది. అనంతపురం నగర పాలనలో చిట్టూరు రమేష్ నాయకత్వం ఎలాంటి మార్పులు తీసుకువస్తుందో వేచి చూడాలి.

అభివృద్ధికి పట్టం కట్టిన పెనుకొండ ప్రజలు



- జగన్‌కు ప్రజలు మడతపెట్టేశారు.. అభివృద్ధి, సంక్షేమానికి జైకొట్టారు
- పరిషత్ ఎన్నికల్లోనూ కూటమి క్లీన్ స్వీప్ ఖాయం : మంత్రి సవిత
- విజయోత్సాహంతో పెనుకొండలో భారీ ర్యాలీ.. గెలుపొందిన చైర్మన్, కౌన్సిలర్లకు ఘన సత్కారం

పెనుకొండ నవంబర్ 3 మనం న్యూస్ : అభివృద్ధి, సంక్షేమానికి పెనుకొండ ప్రజలు పట్టం కట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. చొక్కా మడతపెడతానని బెదిరించిన జగన్‌కు ప్రజలు ఎన్నికల్లో తగిన సమాధానం చెబుతూ మడతపెట్టి పక్కన పెట్టారని విమర్శించారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ మున్సిపల్ ఎన్నికల ఫలితాలే పునరావృతమవు తాయని, కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.మంగళవారం పెనుకొండ మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులు అఖండ విజయం సాధించిన నేపథ్యంలో పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అభివృద్ధికి మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం,అన్నదాతసుఖీభవ,ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలకు ప్రజలు జైకొట్టారని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎన్నికల ద్వారా తమ మద్దతు ప్రకటించారని చెప్పారు.పరిషత్ ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేస్తాం...పెనుకొండ మున్సి పాలిటీలోని 23 వార్డులతో పాటు చైర్మన్ స్థానాన్ని కూడా ప్రజల ఆశీర్వాదంతో కూటమి కైవసం చేసుకుందని మంత్రి సవిత తెలిపారు. పెనుకొండ నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రజల ఆదరాభిమానాలతోమున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించామని, ఇదే విజయ పరంపరను

మిగతా 2లో





విజయోత్సవ సభలో మళ్లీ కలుద్దాం..!



- ఐదేళ్లు ప్రజలకు అందుబాటులోనే ఉంటా ..!
- ప్రచార ముగింపు సభలో జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ పిలుపు
- మూడు రోడ్ల కూడలిలో భారీ బహిరంగ సభ.. మండల నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు



నల్లచెరువు నవంబర్ 03 మనం న్యూస్: ఎన్నికల ప్రచారానికి తెరపడుతున్న వేళ నల్లచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల సందడి ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పరిటాల శ్రీరామ్ తన ప్రచార ముగింపు సభలో పాల్గొని కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. ప్రచారంలో ప్రజల నుంచి లభించిన ఆదరణ, అభిమానం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించాయని, ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించి మళ్లీ ఇదే వేదికపై విజయోత్సవ సభ నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. మండలంలోని చిన్న యల్లంపల్లి గ్రామం నుంచి ప్రారంభమైన పరిటాల శ్రీరామ్ ప్రచార యాత్ర రాట్నాలపల్లి, కొత్తపల్లి, బాలేపల్లి తండా, ఓరవాయి, కుమ్మరవాండ్లపల్లి తదితర గ్రామాల మీదుగా ఉత్సాహంగా సాగింది. ఆయా గ్రామాల్లో ఆయనకు ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచార యాత్రలో భాగంగా గ్రామాల ప్రజలను నేరుగా కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం మండల పరిధిలోని మూడు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రచార యాత్ర చేరుకుంది.ఈ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పరిటాల శ్రీరామ్‌కు గజమాలలతో ఘన స్వాగతం పలుకుతూ తమ అభిమానాన్నిచాటుకున్నారు. సభా ప్రాంగణం పార్టీ జెండాలు, నాయకులు, కార్యకర్తల నినాదాలతో సందడిగా మారింది.

మండలంతో మా కుటుంబానికి తరతరాల అనుబంధం... ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నల్లచెరువు మండలంతో తమ కుటుంబానికి తరతరాలుగా ప్రత్యేకమైన అనుబంధం ఉందని గుర్తుచేశారు. ఈ మండలం తమ కుటుంబానికి రాజకీయంగా, వ్యక్తిగతంగా ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. పరిటాల రవీంద్ర రాజకీయ ప్రస్థానంలో నల్లచెరువు మండల ప్రజలు అందించిన మద్దతు, ఆదరణను ఎప్పటికీ మరువలేమన్నారు. తమ కుటుంబానికి ఈ ప్రాంత ప్రజలు చూపించిన అభిమానానికి కృతజ్ఞతగా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.తాను కేవలం ఎన్నికల ప్రచారం కోసమే మూడు రోజుల పాటు మండలంలోని గ్రామాల్లో పర్యటించలేదని, ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల కొరత, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు, స్థానికంగా పరిష్కారం కావాల్సిన

మిగతా 2లో

బాలికపై సైకో దాడి చేస్తే.. దానిపై కూడా రాజకీయాలా..?

- ఇలాంటి విషయాల్లో కూడా రాజకీయాలేంటి జగన్ రెడ్డి
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- బాలికకు మెరుగైన వైద్యం, కుటుంబానికి భరోసా ఇస్తున్నాం
- హైకోర్టులో పిల్ వేయించింది నువ్వు కాదా అని నిలదీసిన సునీత



మిగతా 2లో

అభివృద్ధికి పట్టం కట్టిన పెనుకొండ ప్రజలు

రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలుస్తూ పరిషత్ ఎన్ని కల్లోనూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.లిలివిజేతలకు ఘన సత్కారంలిలిమున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర మూర్తి, వార్డుకౌన్సిలర్లతోకలిసిమంత్రిసవిత పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహిం చారు. ప్రజలకుకృతజ్ఞతలుతెలియజేశారు. అనంతరం విజేత లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ఎన్నికల నిర్వహణకు మరో కీలక అడుగు..

మూడో విడత రాండమైజేషన్ పూర్తి

- పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు..మైక్రో అబ్జర్వర్ల నియామకం

- కంప్యూటర్ ఆధారిత విధానంలో నిష్పక్షపాతంగా ప్రక్రియ

పూర్తి చేసిన అధికారులు



పుట్టపర్తి, నవంబర్ 03 మనంన్యూస్ : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో మరో కీలక ఘట్టంపూర్తయింది.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ పోలింగ్ సిబ్బంది కేటాయింపునకు సంబంధించి మూడో విడత రాండమైజేషన్ ప్రక్రియను అధికారులు మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో విజయ వంతంగా నిర్వహించారు. మినీ కాన్ఫరెన్స్ హాలులో కంప్యూటర్ ఆధారిత విధానంలో చేపట్టిన ఈ ప్రక్రియ ద్వారా పోలింగ్‌అధికారి-2(పీఓ-2)సిబ్బందికి పోలింగ్ స్టేషన్ల కేటాయింపుతో పాటు మైక్రో అబ్జర్వర్ల నియామకాలను పూర్తి చేశారు.ఎన్నికల పరిశీలకుడు పి. అరుణ్‌బాబుపర్యవేక్షణలో,జాయింట్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ సమన్వయం తోరాండమైజేషన్ ప్రక్రియకొనసాగింది. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా సిబ్బంది కేటాయింపులు జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జిల్లా రెవెన్యూ అధికారి పి. కొండయ్య ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఎస్ఐసీ సిబ్బంది ఎం. రవి కృష్ణ, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎస్. హరీష్ కుమార్ సాంకేతిక సహకారం అందించారు. ఎలాంటిఅవకతవకలకు,పక్షపాతానికిఅవకాశంలేకుండా యాదృచ్ఛిక కంప్యూటర్ విధానంలో సిబ్బంది కేటాయింపులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు వెల్లడించారు

సోమఘట్టలో చివరిరోజు వైసీపీ జోరుగా ప్రచారం



చిలమత్తూరు, నవంబర్ 03, మనంన్యూస్ : ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం చివరిరోజు మంగళవారంసోమఘట్టలో వైసీపీ నాయకులు ముమ్మ రంగా ప్రచారం నిర్వహించారు. నాయకులు ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీపతిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పంచాయతీలో అన్ని గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జడ్పీటీసీ అభ్యర్థి పురుషోత్తమరెడ్డి, ఎంపీటీసీ అభ్యర్థి అలివేలమ్మను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో చివరి రోజు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజయోత్సవ సభలో మళ్లీ కలుద్దాం..!

సమ స్యలను తన దృష్టికి వచ్చాయని చెప్పారు. ప్రజాప్రతినిధిగా అవకాశం కల్పిస్తే ఈ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఐదేళ్లూ ప్రజల మధ్యే ఉంటా... ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే కేవలం పదవికే పరిమితం కాకుండా ఐదేళ్ల పాటు నిరంతరం ప్రజల మధ్యే ఉంటానని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామాలకు వచ్చే వ్యక్తిగా కాకుండా, ప్రతి గ్రామాన్ని తన సొంత గ్రామంగా భావించి ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిని అవుతానన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని భరోసా ఇచ్చారు.కదిరి శాసనసభ్యుడు కందికుంట వెంకటప్రసాద్ సహకారం, మద్దతుతో నల్లచెరువు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. మండలానికి అవసరమైన అభివృద్ధి పనులను ఉన్నత స్థాయిలో ప్రస్తావించి నిధులు, ప్రభుత్వ సహకారం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు చేరుస్తాం... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే తమ లక్ష్యమని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తుచేస్తూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేసుకుంటూ నల్లచెరువు మండలాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, అర్హులకు సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని భరోసా ఇచ్చారు.

విజయోత్సవ సభకు ఇప్పుడే ఆహ్వానం... ప్రచార ముగింపు సభలో కార్యకర్తలను ఉద్దేశించి పరిటాల శ్రీరామ్ చేసిన పిలుపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రచారంలో చూపించిన ఉత్సాహాన్ని పోలింగ్ రోజున కూడా కొనసాగించాలని, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ మూడు రోజుల ప్రచారంలో మీరు చూపించిన అభిమానం, ఆదరణ, ఆప్యాయత నా జీవితంలో మరిచిపో లేనివి. మీ అందరి ప్రేమాభిమానాలకు తగిన విధంగా ప్రజాసేవ చేస్తాననే నమ్మకం నాకుంది. మన విజయ ప్రస్థానం ఇక్కడితో ఆగదు. ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించి మళ్లీ ఇదే వేదికపైవిజయోత్సవసభలో మనమంతా కలుద్దాం" అంటూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.

శ్రీరామ్ సమక్షంలో వైకాపా వీడి తెదేపాలో చేరిన 25 కుటుంబాలు..!

ప్రచార ముగింపు సభలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పరిటాల శ్రీరామ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ విధానాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంపై నమ్మకంతోనే తాము తెదేపాలో చేరుతున్నట్లు వారు వెల్లడిం చారు.నల్లచెరువుమండలంలో తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ చేరికలు నిదర్శనమని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రచార ముగింపు సభలో ఒకవైపు భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తల సందడి, మరోవైపు 25 కుటుంబాల చేరికతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నెలకొంది.మొత్తంగా ప్రచార ముగింపు సభతో నల్లచెరువు మండలంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది. గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తల సందడి మధ్య జరిగిన ఈ సభ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులువాదలపల్లిఅబ్దుల్ ఖాదర్, కృష్ణమోహన్ నాయుడు, నాగభూషణం నాయుడు, మహబూబ్ సాబ్, అశ్వర్థ నాయుడు, పాలెం సుధాకర్, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూటమి ఘన విజయం

మొదటిపేజీ తరువాయి...

కూటమి పార్టీలు కైవాసం చేసుకున్నాయి.ఫలితాల్లో కూటమి అభ్యర్థులు అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. ఈ విజయంతో కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. అయితే అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ మాత్రం కూటమికి దక్కలేదు. ఇక్కడ కూటమి తరపున మేయర్ అభ్యర్థిగా పోటీ చేసిన అజేష్ యాదవ్ ఓటమిపాలయ్యాడు. వైసిపి మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ 4407 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు.ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు, కార్యకర్తలు సమష్టిగా శ్రమించడం విజయానికి దోహదపడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఓటర్లను కలుసుకుంటూ చేపట్టిన ప్రచారం, స్థానిక సమస్యలపై ఇచ్చిన హామీలు ఓటర్లను ఆకర్షించాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.ఫలితాలు వెలువడటంతో కూటమి శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. పలుచోట్ల నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు నిర్వహిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ విజయం రాబోయే రాజకీయ పరిణామాలకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని కూటమి నేతలు భావిస్తున్నారు.మొత్తంగా ఉమ్మడి అనంతపురం జిల్లా పురపాలికల్లో కూటమి సాధించిన విజయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఫలితాలు జిల్లాలో కూటమి బలాన్ని మరోసారి చాటిచెప్పాయి.

కూటమి జెడ్పీటీసీ ఎంపిటిసి అభ్యర్థిలును గెలిపించండి

కుందుర్పి నవంబర్ 3 మనంన్యూస్ ; ఈనెల 5న జరిగే స్థానిక సంస్థలు జెడ్పీటీసీ ఎంపిటిసి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టిడిపి కూటమి జెడ్పీటీసీ ఎంపిటిసి అభ్యర్థిలును గెలిపించండి అని మండల టిడిపి అధ్యక్షుడు,జి, ధనుంజయ,మరదలు ,కుందుర్పి మండల టిడిపి జెడ్ పిటిసి అభ్యర్థిగా జి,యల్,ప్రభావతి ఓటరు ప్రజలను కోరారు.మంగళ వారం స్థానిక రామస్వామి ఆలయం నుండి కుందుర్పి ప్రదాన వీదులు గుండా కెమెరా బ్యాంక్ వరకు ప్రచారం ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కళ్యాణ దుర్గం టిడిపి ఇన్చార్జి, దేవినేని, ధర్మతేజ అన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తప్పట్లు మెదుకు డిజె సౌండు సిస్టమ్ కు గేయాలుకుఅనుగుణంగాకార్యకర్తలు నృత్యాల ప్రదర్శన చేయడం చూపర్లను విశేషంగాఆకట్టుకుంది.మండలంలోని టిడిపికూటమి 15ఎంపిటిసి సభ్యులను , జెడ్పీటీసీ అభ్యర్థి లును ఓటరు దేవుళ్ళు తప్పకుండా సైకిల్ గుర్తుకు మి అమూల్యమైన ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కరపత్రాలును ప్రజలకుపంపిణీ చేసి నమస్కరించి మి ఓటు మాకు వేయాలని కోరారు. తేదేపాతోనే అభివృద్ధి సాధ్యమని, ఆదిశగా కూటమీ అభ్యర్థులును గెలిపించాలనికోరారు.మండలాబివృద్ధికి కృషిచేస్తామనినాయకులు కార్యకర్తలుతెలిపారు.నేటితో మండలపరిషత్, జిల్లాపరిషత్ ఎన్నికలకు ప్రచారంకు తెర పడింది.ఈనెల నవంబర్ 5నగురువారంఎన్నికలపోలింగ్ జరుగుతుంది. ఈనెల7నఎన్నకలగెలుపుఓటములుఫలితాలువెల్లడికానున్నాయి. ఈకార్యక్రమంలోటిడిపినాయకులు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

బాలికపై సైకో దాడి చేస్తే.. దానిపై కూడా రాజకీయాలా..?

అనంతపురం, నవంబర్ 03 మనం బ్యూరో : రాప్తాడు జడ్పీ హైస్కూల్లో పదో తరగతి బాలికపై ఉన్మాది జరిపిన దారుణ దాడి ఘటన విషయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరు పట్ల రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాధిత బాలిక పట్ల కనీస మానవత్వం, సానుభూతి లేకుండా జగన్ కేవలం తన రాజకీయ లబ్ధి కోసమే ప్రాకులాడటం అత్యంత దుర్మార్గమని ఆమె మండిపడ్డారు. ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధిత బాలిక క్రమంగా కోలుకుంటోందని సునీత వెల్లడించారు. బాలిక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా బెంగళూరు మణిపాల్ ఆసుపత్రికి వెళ్లి బాధిత బాలికను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారని తెలిపారు. అక్కడి వైద్యులతో మాట్లాడి బాలికకు అత్యంత మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని, కుటుంబానికి పూర్తి భరోసా కల్పించారని ఆమె అన్నారు. దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబం వద్దకు వెళ్లి కూడా జగన్ రాజకీయాలు మాట్లాడటం సిగ్గుచేటని సునీత దుయ్యబట్టారు. బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందాలంటే తాను మళ్లీ అధికారంలోకి రావాలంటూ జగన్ వ్యాఖ్యానించడం, ఆయన అధికార ఆరాటాన్ని, దిగజారుడు రాజకీయ నైజాన్ని సూచిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాలికపై అమానుషంగా దాడి చేసిన నిందితుడు ఉన్మాదిపై పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపితే.. దానిపై జగన్ తన మనుషులతో కోర్టులో పిల్ వేయించడాన్ని సునీత తీవ్రంగా ఆక్షేపించారు. శాంతిభద్రతలను కాపాడే పోలీసుల చర్యలను అడ్డుకుంటూ, నిందితుడికి మద్దతుగా నిలిచేలా జగన్ వ్యవహరించడం దారుణమన్నారు. ఇలాంటి ఘోరమైన విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు ఏనాయకుడు బాధ్యతాయు తంగా వ్యవహరిస్తున్నారో, ఏ నాయకుడుశవరాజకీయాలుచేస్తున్నారోప్రజలంతాఒక్కసారి ఆలోచించు కోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో

నీలకంఠాపురం శాంతా జయరాం కంటి అస్పత్రి కేంద్రం ఘనంగా మొదటి వార్షికోత్సవ వేడుకలు

■ దాతలు దివంగత డాక్టర్ జయరాంకు ఘన నివాళులు ■ ముఖ్య అతిథులుగా సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి శ్రీమతి శాంతజయరాంలు



మడకశిర, నవంబర్ 03,మనంన్యూస్:
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో నీలకంఠా పురంలో నిర్మించిన డాక్టర్ శాంతాజయరాం కంటి అస్పత్రి కేంద్రాం మొదటి వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి, నీలకంఠా పురం కంటి అస్పత్రి నిర్మాణం దాతలు శ్రీమతి శాంతాజయరాంలు హాజరయ్యారు.ఈ సందర్భం గా నీలకంఠా పురం శాంతాజయరాం కంటి అస్పత్రి నిర్మాణం దాత దివంగత డాక్టర్ జయరాం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమానికిఅస్పత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారి నవీన్ అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్పత్రి ప్రారంభించిన సంవత్సరం కాలంలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు. 18,409 మందికి నేత్ర వైద్య సేవలు అందిస్తూ 55% శాతం మంది పేదలకుఉచితవైద్యం అందించడం జరిగిం దన్నారు.గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అత్యుత్తమ నాణ్యమైన నేత్ర వైద్య సేవలను అందుబాటులోకి తీసుకుని రావడమే ధ్యేయంగా ఈ కంటి అస్పత్రి కేంద్రంను విజయవంతంగా ఏడాది కాలాన్ని పూర్తి చేసుకుందన్నారు.గడిచిన ఏడాది కాలంలో అందిం చిన వైద్య సేవలు మొత్తం అవుట్ పేషెంట్లు (ఒపీడీ): 18,409 మంది రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.వీరిలో 55 శాతం మందికి ఉచిత కంటి వైద్య సేవలను నాన్-పేయింగ్ కేటగిరీ కింద పూర్తి ఉచితంగా నాణ్యమైన సేవలు అందించగా,మిగతా 45 శాతం మందికి పేయింగ్ కేటగిరీలో వైద్యం అందించడం జరిగిందన్నారు.మొదటి సమావత్సరం కాలంలో 1,863 మందికి కంటి శాస్త్ర శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొబైల్ వ్యాన్ సేవల్లో భాగంగా ప్రత్యేక సంచార వాహనం ద్వారా 1,200 మందికి పైగా కంటి స్కాన్ పరీక్షలు చేశామన్నారు.విజన్ సెంటర్ల





సేవల్లో భాగంగా నూతనంగా ప్రారంభించిన లేపాక్షి విజన్ సెంటర్ ద్వారా 1,006 మందికి, సేవా మందిర్ విజన్ సెంటర్ ద్వారా 680 మందికి ఉచితంగా కంటి పరీక్షలు (స్క్రీనింగ్) పూర్తి చేసామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు ఎల్వి ప్రసాద్ కంటివైద్య విజ్ఞాన సంస్థ, శాంతా జయరాం కంటి అస్పత్రి ఒక వరంగా మారిందని చెప్పడంలో ఎలాంటి సందేహమే లేదన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో మరిన్ని సేవలు అందిస్తూ ముందడుగు వేయాలని సంస్థ ప్రతినిధులు నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోడాక్టర్ హరిత,నరేష్‌రావు, వాసు బాబు, డాక్టర్ అక్షయ్ కె. హిరేమత్, డాక్టర్ సచిన్ హొనవాడ్, డాక్టర్ రవిశంకర్, మడకశిర మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్,మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి,సేవామందిర్‌విజన్ సెంటర్ దాతకెటి శ్రీధర్,లేపాక్షివిజన్‌సెంటర్‌దాత రాం ప్రసాద్ లతో పాటు సెంటర్ వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు,అస్పత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

భూమానంద ఆశ్రమంలో ఉచిత వాస్తు సలహాలకు అనూహ్య స్పందన

– ప్రముఖ వాస్తు పండిత్ డాక్టర్ ధనుంజయస్వామి



మడకశిర, నవంబర్ 03, మనంన్యూస్: మడకశిర పట్టణ సమీపంలోని పెనుకొండ సమీపంలో ఉన్న భూమానంద ఆశ్రమంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వాస్తు సలహాలు, సూచనలకు ప్రజలనుంచి అనూహ్య స్పందన లభించిందని భూమానంద ఆశ్రమం పీఠాది పతి, ప్రముఖ వాస్తుపండిత్ చందకచర్ల డాక్టర్ ధనుంజయస్వామి తెలిపారు.ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంట్లో వాస్తు దోష నివారణ కోసం,కొత్త ఇంటి నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్, తదితర భవన నిర్మాణంకోసం వివిధ సదురా ప్రాంతాలనుంచి ప్రజలు తమ తమ స్కెచ్ లతో విచ్చేసిన వారికి స్వామి జీ ఉచిత సలహాలు, సూచనలు అందించారు. సదురా ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలకు భోజన వసతి, అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏపీ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో ప్రజలు, స్వామీజీ శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.



మడకశిర నగరపంచాయతీ చైర్మన్‌గా కూటమి జనసేన అభ్యర్థి శారద ఘన విజయం







మడకశిర, నవంబర్ 03,మనంన్యూస్:
మంగళవారం జరిగిన మడకశిర నగర పంచా యతీఎన్నికలఫలితాల్లో చైర్మన్‌గా కూటమి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన శ్రీమతి శారదా ఘన విజయం సాధించారు. అదేవిదంగా 23 కౌన్సిలర్ స్థానంలో 22 మంది టిడిపి అభ్యర్థులు, ఒకరు జనసేన పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించారు. నగరపంచాయతీ ఎన్నికల్లో కూటమి జనసేన పార్టీ చైర్మన్ అభ్యర్థతో పాటు 23 మంది కౌన్సిలర్లు ఘన విజయం సాధించడంతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,

పట్టణంలో ఘనంగా కూటమి శ్రేణులు సంబరాలు

మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ఎన్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కూటమి టిడిపి, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో విజయో త్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



గుడిబండ మండల అభివృద్ధికి కృషి చేస్తాం

వైకాపా జడ్పిటిసి అభ్యర్థి భాగ్యమ్మ అశ్వత్



గుడిబండ నవంబర్ 3 మనంన్యూస్ : వైకాపా అభ్యర్థి భాగ్యమ్మ అశ్వత్ కు ఓటు వేసి గెలిపిస్తే గుడిబండ మండల అభివృద్ధికి కృషి చేస్తామని వైకాపా నాయకులు మండల కన్వీనర్ ఎంజాయ్‌గౌడ్ కరుణాకర్‌గౌడ్ జడ్పిటిసి అభ్యర్థి తనయుడు అశ్వత్‌తదితరులు పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రంలో వైకాపాబహిరంగ ప్రచారంలో వారు మాట్లాడుతూ గత మూడు ఏళ్లుగా చంద్ర బాబు ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారని పేర్కొన్నారు ఎంపీటీసీ అభ్యర్థులుగా పోటీ చేసిన 15 మంది వైకాపా నాయకులను గెలిపించాలని ఓటర్లను కోరారు రాష్ట్ర అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి ఎంతో కృషి చేశారని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైకాపానాయకులు సూచించారు ఈ కార్యక్రమంలో 15 మంది ఎంపీటీసీఅభ్యర్థులు జెడ్పిటిసి అభ్యర్థి స్థానిక నాయకులు పాల్గొన్నారు

మడకశిర హనుమాన్ గార్మెంట్‌లో వర్కర్స్‌లకు సమగ్ర వైద్య ఆరోగ్య పరీక్షలు

– ఫోర్డ్ స్వచ్ఛందా సేవా సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బధరీష్



మడకశిర, నవంబర్ 03,మనంన్యూస్:
జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారి సహకారంతో కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మడకశిరలోని హనుమాన్ గార్మెంట్స్ పరిశ్రమ కార్మికులకు (వర్కర్స్)లకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు శిబిరశీను నిర్వహించినట్లు ఫోర్డ్ స్వచ్ఛంద సేవాసంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బధరీష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ ఎలిమినేషన్ లో భాగంగా హనుమాన్ గార్మెంట్ నందు టైలర్లకు, వర్కర్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ,సత్య సాయి జిల్లా,కదిరేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో హనుమాన్ గార్మెంట్ నందు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా డిఎం అండ్ ఎచ్ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. వివిధ రకాల వైరస్, బ్యాక్టరియల వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలన్నారు. ఐసిఇ క్యాంపు ద్వారా ఎచ్ఐవి, అయిడ్స్‌పై అవగాహన నిర్వ హిస్తూ, ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా వ్యాపిం చదు, అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసు కోవాలి, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులపట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా జీవించాలి, ఎచ్ ఐ వి, ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, ఎచ్ఐవి, ఎయిడ్స్ యాక్ట్ అప్సక్స్ యాప్ టోల్ ఫ్రీ నంబర్ 1097 గూర్చి, క్విఆర్ కోడ్ గురించి వివరిస్తూ టైలర్స్ లకు రావగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ



సత్య సాయి జిల్లా డిఎం అండ్ ఎచ్ఓ శ్రీమతి ఫిరోజ్ బేగం,డెప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓ శ్రీమతి మంజువాణి డిఎల్‌ఏటిఓ శ్రీమతి అనుపమ జేమ్స్, మెడికల్ ఆఫీసర్ నరేష్, డిస్ట్రిక్ ప్రీవెన్షన్ ఆఫీసర్ రమణ, హనుమాన్ ఫ్యాషన్ గార్మెంట్ మేనేజింగ్ డైరెక్టర్స్‌పరమేష్ , నందిష్, మేనేజర్ గోవింద రాజ్ ,ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బదరీష్, ఐసీటీసీసిబ్బంది,కౌన్సిలింగ్ అధికారి నరసింహులు ల్యాబ్ టెక్నీషియన్ రమణ, ఫోర్డ్ ప్రాజెక్ మేనేజర్ అశ్వత నారాయణ, ఎల్ డబ్ల్యూ ఎస్ వెంకట్, కదిరేపల్లిప్రాథమికఆరోగ్యకేంద్రంఏఎన్ఎం నాగ మణి,ఆషా,ఎంఎల్ఎచ్పిలుభవ్య ,లలిత, మలేరియా ఎంపిఎచ్ఏ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నుండి తెదేపాలోకి



గుడిబండ నవంబర్ 3 మనంన్యూస్ : గుడిబండ మండలం ఇటికేపల్లి గ్రామంలో వైకాపా నుండి ఆ పార్టీ నాయకులు తెదేపాలో చేరారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా తెదేపా నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచార నిమిత్తం ఇటికేపల్లికి వెళ్ళగా ఆ గ్రామానికి చెందిన రంగధామప్ప నాగరాజు కోడి రంగనాథ్ కనుమక్క శరీరంగప్ప గంగప్ప చంద్రప్ప రామన్న పాండురంగప్ప తదితరులు తెదేపాలో చేరారు. జడ్పిటిసి అభ్యర్థి తనయుడు నాగేపల్లి సురేష్, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప మండల మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్ మాజీ ఎంపిటిసి ప్రకాష్ ఆధ్వర్యంలో వైకాపా నాయకులు చేరారు.

ప్రచారానికి తెర,ఓటర్ల తీర్పుపై ఉత్కంఠ

చివరి రోజు విస్తృతంగా ప్రచారం



చెన్నేకొత్తపల్లి నవంబర్ 3 మనంన్యూస్ : స్థానిక సంస్థలు ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం చివరి రోజున ఎర్రంపల్లి ,చెన్నేకొత్తపల్లి, చిన్నపల్లి గ్రామాలలో సీకే పల్లి 1వ ఎంపీటీసీ అభ్యర్థి మాదెం సూర్యనారాయణ రెడ్డి, సి కే పల్లి జెడ్పిటిసి స్థానానికి పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి సతీమణి శివలక్ష్మి ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా పర్యటించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. గతకొన్ని రోజులుగా సాగిన ఎన్నికల ప్రచార సమయం బుధవారంతో ముగిసింది. ప్రచారంలో భాగంగా తమ పార్టీ విధి విధానాలు, భవిష్యత్తు కార్యాచరణ, గ్రామాల అభివృద్ధికి చేపట్టనున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రచారం గడువు ముగియడంతో రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలింగ్ పై దృష్టి సారించనున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ఎనిమిదో వార్డులో పల్లపు పెద్దక్క విజయం

తల్లికి గెలుపును కానుకగా అందించిన కుమారులు..

టీడీపీ అభ్యర్థిగా ఘన విజయం



ధర్మవరం, నవంబర్ 3 (మనంన్యూస్): ధర్మవరం మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లపు పెద్దక్క విజయం సాధించారు. తన తల్లి వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందడం ఆమె కుమారులకుఆనందాన్ని కలిగించింది.తల్లినిమున్సిపల్ కౌన్సిలర్‌గా గెలిపించి, ఈ విజయాన్ని ఆమెకు కానుకగా అందించారు.మున్సిపల్ ఎన్నికల్లో పల్లపు పెద్దక్కటీడీపీ అభ్యర్థిగాబరిలో నిలవగా,వార్డు ప్రజలుఆమెకు మద్దతుగా నిలిచి విజయాన్ని అందించారు. దీంతో కుటుంబ సభ్యులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పల్లపు రవికుమార్ తదితరులు పాల్గొని పల్లపు పెద్దక్కకు అభినందనలు తెలిపారు. తల్లికి ఎన్నికల్లో విజయం సాధించి పెట్టడం తమకు ఎంతో సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

ధర్మవరంలో కూటమి విజయోత్సవాలు..

41 వార్డుల్లో గెలుపొందిన అభ్యర్థులకు ఘన స్వాగతం

ధర్మవరం, నవంబర్ 3, మనం న్యూస్ : ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేయడంతో పట్టణవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. ఆయా వార్డుల్లో తమ పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంతో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఆనందోత్సాహాలతో సంబరాలు నిర్వహించారు.విజయం సాధించిన అభ్యర్థులకు ఆయా వార్డుల్లో కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. బాణసంచా కాల్చుతూ, నినాదాలు చేస్తూ విజయోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అభ్యర్థులకు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు.గత కొన్ని రోజులుగా ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్న కార్యకర్తలు, తమ అభ్యర్థులు గెలుపొందడంతో ఆనందంలో మునిగితేలారు. వార్డుల్లో నిర్వహించిన విజయోత్సవాలు సందడిగా సాగాయి. కూటమి అభ్యర్థుల విజయంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.



రాప్తాడు ఘటనలో సాహసం చూపిన విద్యార్థిని లక్ష్మిని ఫోన్‌లో పరామర్శించిన వైయస్ జగన్

- స్నేహితురాలిని రక్షించేందుకు ప్రాణాలకు తెగించిన లక్ష్మి ధైర్యాన్ని అభినందించిన మాజీ ముఖ్యమంత్రి
- లక్ష్మికి మెరుగైన వైద్యం కోసం అవసరమయ్యే ఖర్చును పార్టీ భరిస్తుందని వైయస్ జగన్ హామీ
- వైద్య ఖర్చులతో పాటు లక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా



అనంతపురం, నవంబర్ 03 మనం బ్యూరో : అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన దాడిలో తన స్నేహితురాలు గోపికను రక్షించేందుకు అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి గాయపడిన పదో తరగతి విద్యార్థిని లక్ష్మిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. ప్రస్తుతం అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మితో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చిన్న వయసులోనే తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్నేహితురాలిని కాపాడేందుకు లక్ష్మి చూపిన తెగువను వైయస్ జగన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లక్ష్మికి మెరుగైన వైద్యం కోసం అవసరమైన పూర్తి వైద్యసాయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అందిస్తామని, ఆమె కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని రాప్తాడు వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి వైయస్ జగన్ సూచించారు. వైద్యులతో మాట్లాడి లక్ష్మి ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకోవాలని, అవసరమైతేప్రైవేట్ ఆసుపత్రిలో మరింత మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వైయస్ జగన్‌తో మాట్లాడిన లక్ష్మి, తన ఆరోగ్య పరిస్థితి కన్నా ముందుగా స్నేహితురాలు గోపిక ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకుంది. దాడి సమయంలో గోపికను కాపాడేందుకు సాహసం ప్రదర్శించిన లక్ష్మి, చికిత్స పొందుతున్న సమయంలోనూ స్నేహితురాలి ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేయడంఆమెస్నేహభావానికి నిదర్శనంగా నిలిచింది. లక్ష్మి ఆరోగ్యంగా కోలుకుని తిరిగి చదువుపై దృష్టి పెట్టాలని వైయస్ జగన్ ఆకాంక్షించారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.చదువుతో పాటు కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అందిస్తామని భరోసా ఇచ్చారు. వైయస్ జగన్ స్వయంగా ఫోన్ చేసి లక్ష్మిని పరామర్శించడం, ఆమె ధైర్యసాహసాలను అభినందించడంతోపాటు వైద్యసాయం, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడంపై లక్ష్మి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

మరసలపల్లి పంచాయతీలో టీడీపీ నుండి వైసీపీలోకి చేరికలు

చిలమత్తూరు, నవంబర్ 03, మనం న్యూస్ : చిలమత్తూరు జడ్పిటిసి అభ్యర్థి వి ఎస్ పురుషోత్తమరెడ్డి సమక్షంలో మరసలపల్లి పంచాయతీ పాలేపల్లికి చెందిన వెంకటేష్, దోర్నాలపల్లి రామంజినరెడ్డి, భూమయ్యగారిపల్లి ఈశ్వర్ టిడిపిని వీడి వైసీపీలోకి చేరారు. పురుషోత్తం రెడ్డి వారికి కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. శక్తివంచన లేకుండా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి కులశేఖర్ రెడ్డి ,వేణుగోపాల్ రెడ్డి యుగంధర్ రెడ్డి, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అమరాపురం వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు, ఎంపీటీసీ అభ్యర్థుల విజయంకోసం

- భారీ ఎత్తున బైక్ ర్యాలీ బ్రహ్మరథం పట్టిన ప్రజలు



అమరాపురం, నవంబర్ 03,మనంన్యూస్: అమరాపురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు విజయం కోసం వైసీపీ శ్రేణులు, జగనన్న సైనికులు, యూత్స్ వేలాది వాహనాలతో మంగళవారం మండలంలో మోటార్ బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంతరాజు మాట్లాడుతూఅమరాపురం మండలం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే ఈ ఎన్నికల్లో వైసీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ప్రజలను అభ్యర్థించారు.కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అమరాపురం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజలు చేసి కూటమి నాయకులు చేతులు దులుపుకున్నారని ఆయన తీవ్రనిరసన వ్యక్తంచేసారు.ఎన్నికలు వస్తే మాత్రమే టిడిపి శ్రేణులకు ప్రజలు గుర్తుకు వస్తారు తప్పా ఏన్నికలు ముగుస్తూనే వారు ప్రజలను పట్టించుకోరాని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా అమరాపురం మండలంలోని హనుమంతనపల్లి నుండి వి. అగ్రహారం వరకు వేలాది మంది జగనన్న సైనికులు కనివిని ఎరుగని రీతిలో మోటార్ బైక్ ర్యాలీ చేపట్టడం విశేషం. ఎన్నికల ప్రచారంలో భాగంగాజడ్పీటీసీఅభ్యర్థిహలుకూరు కాంతరాజుకు గ్రామగ్రామాన హారతులు పట్టి నిండు మనసుతో ఆశీర్వదించడం విశేషం. జడ్పీటీసీ అభ్యర్థి కాంతరాజు తనయుడు ఆకాష్ గౌడప్రసంగం ప్రజలనుఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో వైసీపీ సంయుక్త కార్యదర్శి ఎం.వాగేష్,మాజీఎంపీపీఈరన్నమాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, యూత్స్, మహిళలు, వేలాదిమంది జగనన్న సైనికులు ప్రజలు పాల్గొన్నారు.





ధర్మవరం మున్సిపాలిటీలో టీడీపీ ఘన విజయం...!

■ చైర్మన్‌గా పరిసే సుధాకర్‌కు 21 వేల మెజార్టీ.. వైసీపీకి ఏడు స్థానాలే! ■ తెలుగుదేశం 29, బిజెపి ఏడు, జనసేన 4, వైకాపా 7, ఇండిపెండెంట్ ఒకరు గెలుపొందారు





ధర్మవరం, నవంబర్ 3 (మనంన్యూస్):
ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది. చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన టీడీపీకి చెందిన పరిసే సుధాకర్ దాదాపు 21 వేల ఓట్ల భారీమెజార్టీతో అఖండ విజయం సాధించారు. పట్టణంలో కూటమి అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టగా, వైసీపీ కేవలం ఏడు స్థానాలకే పరిమితమైంది.మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ 29 స్థానాల్లో విజయం సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. బీజేపీ ఏడు, జనసేన నాలుగు స్థానాల్లో గెలుపొందగా, వైసీపీ ఏడు స్థానాలు, స్వతంత్ర అభ్యర్థి ఒక స్థానంలో విజయం సాధించారు. దీంతో ధర్మవరం మున్సిపాలిటీలో కూటమి స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. సైకిల్ గుర్తుకు ప్రజల బ్రహ్మరథం...ధర్మవరం మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. ప్రతి వార్డులోనూ కూటమి అభ్యర్థులకు ప్రజలు ఓటు రూపంలో ఆశీర్వాదం అందించారు. చైర్మన్ అభ్యర్థి పరిసే సుధాకర్ భారీ మెజార్టీతో గెలుపొందడం కూటమి శ్రేణుల్లో ఆనందోత్సాహాలను నింపింది.విజయకేతనం ఎగురవేసిన అభ్యర్థులు...తెలుగుదేశం పార్టీ తరపున రాజకుమార్ నాయుడు, మేకల లోకేష్, ప్రకాష్, పల్లపు పెద్దక్క, బుద్ధి విశ్వప్రసాద్, షామీర్ భాష, ముస్తారి, పోసిన చిన్నమ్మ, పోతులయ్య, పళ్లెం కృష్ణ, అచ్యుత మం జుల, కత్తుల సునీత, ఉరుముల పురుషోత్తం గౌడ్, మాధవరెడ్డి, భీమనేని ప్రసాద్, నాయుడు, మడ శ్యామల, చీమల రాజేశ్వరమ్మ, గస్తే ప్రమీల, బెస్త సుకన్య, తలారి చంద్రశేఖర్, కేతినేని రాజు, కొత్తపేట ఆది, బీబీ మాధవ, మహేశ్వరి, జింక లావణ్య, కేత ఉషారాణి, గుంజర శ్రీదేవి తదితరులు విజయం సాధించారు.బీజేపీ తరపున జూటూరు వెంకటేష్, కృష్ణాపురం రజియా బేగం, పూలకుంట్ల సరస్వతి, డోల రాజారెడ్డి, జింక చంద్రశేఖర్, తులసీదాస్ గెలుపొందారు. జనసేన పార్టీ తరపున కణం జయమ్మ, రాజారెడ్డి, లక్ష్మీ సుధ, రాజు విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి చింత లక్ష్మీనారాయణ కూడా గెలుపొందారు.వైకాపా పార్టీ తరపున గెలుపొందిన అభ్యర్థులు వీరే.. చెలిమి రామలక్ష్మమ్మ, పెన్నం గోపి, చుక్కలూరు రమేష్, కత్తే ఆదిలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఖాదర్ వలీ విజయంసాధించారుపటిష్టబందోబస్తు మధ్య కౌంటింగ్... మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట రమణయ్య, డీఎస్పీ రాజు, శ్రీ రెడ్డెప్పులఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.కూటమి శ్రేణుల సంబరాలు....భారీ మెజార్టీతో పరిసే సుధాకర్ విజయం సాధించడంతో కూటమి నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగి తేలారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో విజయో త్సవాలు నిర్వహించి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ధర్మవరం మున్సిపాలిటీలో కూటమి ఘన విజయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.











వైసీపీ విజయ కౌన్సిలర్ల సందడి.. శ్రీధర్‌రెడ్డితో భేటీ!

పుట్టపర్తిలో గెలుపు జెండా ఎగురవేసిన ముగ్గురు కౌన్సిలర్లు.. మాజీ ఎమ్మెల్యేకు విజయాభివందనం

పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వక కలయిక.. ఎన్నికల విజయాన్ని పంచుకున్న ప్రజాప్రతినిధులు



పుట్టపర్తి, నవంబర్ 03 మనంన్యూస్ :
పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్లుగా విజయం సాధించిన అభ్యర్థులు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం పుట్టపర్తిలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఆయనను కలిసి తమ విజయాన్నిపంచుకుంటూ అభివాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా 18వ వార్డు నుంచి నిరుగంటి నాగేశ్వరి, 23వ వార్డు నుంచి సుగాలి నారాయణ స్వామి నాయక్, 26వ వార్డు నుంచి పుల్లారెడ్డి నాగిరెడ్డి శ్రీధర్‌రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో కౌన్సిలర్లుగా ఎన్నికైన వారు తమ విజయానందాన్ని పార్టీ నేతతో పంచుకోవడం ఈ భేటీకి ప్రత్యేకతగా నిలిచింది

మహిళల చేతికి ఉపాధి.. కుటుంబాలకు ఆర్థిక భరోసా



గోరంట్ల నవంబర్ 3 మనంన్యూస్ :
మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా ఆర్థికంగా ఎదిగి, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరుకోవాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మహిళల చేతుల్లో ఉపాధి.. కుటుంబాల్లో ఆర్థిక భరోసా.. సమాజంలో వారికి సముచిత గౌరవం కల్పించడమే ప్రభుత్వ ప్రాధాన్యతని స్పష్టం చేశారు. గోరంట్ల మండలం బూదిలి వద్ద ఉన్న సాడిల్స్ గార్మెంట్స్ పరిశ్రమలో మరియు గోరంట్ల మండలంలోని గుంతపల్లి వద్ద ఉన్న నిషా గార్మెంట్స్ పరిశ్రమనుమంగళవారంమంత్రిసవితమ్మ సందర్శించారు. పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో నేరుగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పని పరిస్థితులు, వేతనాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కుటుంబ బాధ్యతల నిర్వహణ తదితర అంశాలపై మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మహిళా ఉద్యోగుల మధ్య కలియ తిరుగుతూ వారి అనుభవాలను ఆసక్తిగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలఆర్థికపరిస్థితుల్లో మార్పు తీసుకురావచ్చన్నారు. మహిళలు సంపాదించే స్థాయికి ఎదిగితే కుటుంబానికి ఆర్థిక భరోసా కలగడమే కాకుండా పిల్లల చదువులు, ఆరోగ్యం, భవిష్యత్తుకు మరింత భద్రత ఏర్పడుతుందని తెలిపారు. అందుకే మహిళా సంక్షేమానికి, ఉపాధి అవకాశాల విస్తరణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యంగా మహిళల విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే పథకాలతో వారికి అండగా నిలుస్తోందని వివరించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి కార్యక్రమాలు వారి రోజువారీ ఖర్చులను తగ్గించి ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. మహిళలు ఉద్యోగాలు, స్వయం ఉపాధి రంగాల్లో మరింత ముందుకు సాగేందుకు ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహం అందిస్తోందన్నారు.మహిళా సాధికారత అనేది కేవలం మాటల్లో కాకుండా ప్రతి మహిళ జీవితంలో ఆచరణలో కనిపించాలన్నదే ప్రభుత్వ ఆకాంక్షని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ పరిశ్రమలు, స్వయం ఉపాధి అవకాశాలు విస్తరించి మహిళలకు మరిన్ని ఉద్యోగాలు లభించేలా కృషి చేస్తున్నామని చెప్పారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడుతూ ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల ప్రస్తావన తీసుకొస్తూ.. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే ప్రజల మద్దతు అవసరమనిఅన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొనసాగింపు ఉండాలంటేస్థానిక సంస్థలఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మహిళలు, ప్రజలు అండగా నిలవాలని కోరారు. కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి తమ మద్దతు తెలియజేయాలని మహిళా ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలోకూటమినాయకులు, కార్యకర్తలు, పరిశ్రమ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు


- మహిళా సాధికారతకు కూటమి సర్కారు పెద్దపీట..ఉచిత ప్రయాణం నుంచి ఉపాధి అవకాశాల వరకు సంక్షేమానికి బాసట
- ఆర్థిక స్వావలంబనే మహిళల అసలైన బలం.. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతివ్వండి
- రాష్ట్రమంత్రి సవితమ్మ





బైక్ ర్యాలీకి భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు





ఓబుల దేవర చెరువు నవంబర్ 3 మనం న్యూస్: పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఓబులదేవరచెరువు మండల కేంద్రంలో స్థానిక సంస్థల (స్థానిక, పీఠిక) ఎన్నికల ప్రచారంలో భాగంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఓబుల దేవర చెరువు మండలం లో తెలుగుదేశం పార్టీ , జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు యువత పెద్ద ఎత్తున ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. వందలాది మోటార్ సైకిళ్లతో తరలివచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారాన్ని హోరెత్తించారు. ముఖ్య నేతల సమక్షం: పల్లె సింధూర రెడ్డి, పల్లె రఘునాథరెడ్డి స్వయంగా ఈ ర్యాలీని ముందుండి నడిపించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఓబులదేవరచెరువు మండల హెడ్ క్వార్టర్స్‌లో వీధుల గుండా ప్రచారం సాగింది. మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మహిళలు, స్థానికులు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అభివృద్ధిపై హామీలు: ప్రచార సభలో పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వంలో ఓబులదేవర చెరువు మండల రూపురేఖలు మారుస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా తాగునీరు, రోడ్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే సింధూర రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 14 ఎంపీటీసీల అభ్యర్థులు జడ్పీటీసీ అభ్యర్థి మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

దుర్గం మున్సిపాలిటీ కోటపై టిడిపి ఘనవిజయం



కళ్యాణదుర్గం, మేజర్‌న్యూస్ ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి (కూటమి) కాంగ్రెస్ సిపిఐ సిపిఎం బహుశా సమాజ్ బాత్ పార్టీ పార్టీలు పోటీలో నిలబడ్డాయి అధికార కూటమి ప్రభుత్వం వైకాపా పార్టీలు మున్సిపాలిటీ నగరపాలక ఎన్నికలలో డి అంటే డి అనే విధంగా పోటీసాగాయి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎన్నికలలో అధికార తెదేపా కూటమి ప్రభుత్వం ఘనవిజయం సాధించింది అందులో భాగంగానే కళ్యాణదుర్గం మున్సిపాలిటీ వ్యాప్తంగా 32 వార్డులలో కూటమి ప్రభుత్వం తరపున పోటీ చేసిన అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. 1. వార్డ్ టిడిపి 561 వైకాపా 401 టిడిపి అభ్యర్థి కృష్ణమోహన్ 160 ఓట్ల మెజార్టీతో విజయం 2. వ వార్డ్ టిడిపి 551 వైకాపా 396 టిడిపి అభ్యర్థి హెచ్ హనుమంతు 155 మెజార్టీ విజయం 3 . టిడిపి 421 వైకాపా 501 వైసిపి అభ్యర్థి పిట్టి త్రివేణి మెజార్టీ 80 4. టిడిపి 387 వైకాపా 473 వైసీపీ అభ్యర్థి తిమ్మప్ప మెజార్టీ 86 5. టిడిపి 815 వైసిపి 249 టిడిపి అభ్యర్థి వెంకటలక్ష్మి మెజార్టీ 566 6. టిడిపి 730 వైసిపి 317 టిడిపి అభ్యర్థి శైలజ మెజార్టీ 413 7. టిడిపి 542 వైసిపి 184 టిడిపి అభ్యర్థి పెంటల వాణి మెజార్టీ 358 8. టిడిపి 673 వైసిపి 226 టిడిపి అభ్యర్థి సునీత మెజార్టీ 447 9. జనసేన 475 వైసిపి 237 జనసేన అభ్యర్థి వనం అమృత మెజార్టీ 238 10. టిడిపి 330 వైసిపి 131 ఇండిపెండెంట్ 07 టిడిపి అభ్యర్థి వెంకటరమణ మెజార్టీ 199 11. టిడిపి 593 వైసిపి 152 12. టిడిపి పార్టీకి చెందిన రేవతి ఏకగ్రీవం 13. టిడిపి 639 వైసిపి 127. 14. టిడిపి 291 వైసిపి 346 వైసిపి అభ్యర్థి ఎరుకుల అజయ్ మెజార్టీ 55 15. టిడిపి 505 వైకాపా 346 టిడిపి నాగమణి మెజార్టీ 159 16. టిడిపి 551 వైకాపా 319 టిడిపి అభ్యర్థి సూగేపల్లి త్రివేణి మెజార్టీ 232 17. టిడిపి 341 వైసిపి 403 వైసిపి అభ్యర్థి దీప్తి 62 మెజార్టీ 18. బిజెపి 467 వైకాపా 266 బిజెపి అభ్యర్థి అరుణ యాదవ్ మెజార్టీ 201 19. టిడిపి 427 వైకాపా 394 టిడిపి అభ్యర్థి గుండ్ల పావని మెజార్టీ 33 20. టిడిపి 720 వైసిపి 146 టిడిపి అభ్యర్థి అచ్చువల్లి అనిత మెజార్టీ 576 21. టిడిపి 552 వైసిపి 374 టిడిపి అభ్యర్థి పూజారి ఆశ మెజార్టీ 178 22. టిడిపి 631 వైసిపి 98 టిడిపి అభ్యర్థి శ్వేత మెజార్టీ 533 23. టిడిపి 797 వైసిపి 110 టిడిపి అభ్యర్థి బాలసోము మెజార్టీ 687 24. టిడిపి 663 వైకాపా 99 టిడిపి అభ్యర్థి ఎస్ పార్వతి రామన్న 668 25. టిడిపి 803 వైసిపి 90 టిడిపి అభ్యర్థి పూజారి మహేష్ మెజార్టీ 713 26. టిడిపి 732 వైసిపి 86 టిడిపి అభ్యర్థి ఇమ్రాన్ మెజార్టీ 646 27. టిడిపి 642 వైసిపి 137 టిడిపి అభ్యర్థి పూల వెంకటేశ్వర్లు మెజార్టీ 505. 28. టిడిపి 715 వైసిపి 108 టిడిపి అభ్యర్థి చింతపండు కార్తీక్ మెజార్టీ 607 29. టిడిపి 611 వైకాపా 76 టిడిపి అభ్యర్థి అన్వర్ భాష మెజార్టీ 535 30. టిడిపి 540 వైసిపి 401 కాంగ్రెస్ 87 టిడిపి అభ్యర్థి బేరేల ఈశ్వరమ్మ మెజార్టీ 139 31. టిడిపి 701 వైకాపా 57 టిడిపి అభ్యర్థి ఇటుకల రామాంజనేయులు మెజార్టీ 644 32. టిడిపి 544 వైకాపా 224 టిడిపి అభ్యర్థి బెరేల గోవిందప్ప మెజార్టీ 320.

మండల అభివృద్ధే వైసీపీ ప్రధాన ధ్యేయం

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డి



నార్పల, నవంబర్ 3 మనం న్యూస్ వైయస్సార్సీపి హయాంలో మండలంలోఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని నార్పల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంను నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండున్నరేళ్లలో మండలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి పని కూడా చేపట్టలేదని పైగా మండలంలోని యువతలో కొందరు చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తుపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం మండల కేంద్రంలో కొన్ని అరాచక శక్తులు యువత రూపంలో నెలకొన్నాయని, అరాచక శక్తుల ద్వారా మునుపెన్నడు లేనివిధంగా ప్రజలకు శాంతి భద్రతలు కరువయ్యాయని, మండలంలో అభివృద్ధి, ప్రజలు శాంతి భద్రతలను మెరుగు పరచడం, యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించాలంటే ప్రజలు తమ ఓటుతో సరైన నిర్ణయం తీసుకోవాలని నార్పల సత్యనారాయణ రెడ్డి కోరారు. మండల అభివృద్ధే మా లక్ష్యమని, ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే మా ప్రధాన లక్ష్యమని, ప్రజల ఆశీర్వాదంతో తమని గెలిపిస్తే మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఐదవ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తమతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని, తమకు ప్రజాసేవ చేయడం ఎంతో ఇష్టమని అందుకు అనుగుణంగానే రాజకీయాలలోకి వచ్చానని మొదటిసారి తమకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని జడ్పిటిసి అభ్యర్థి బూసుపల్లి శివానందరెడ్డి తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యమని ముఖ్యంగా మహిళలు, యువత, పేద కుటుంబాల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామని నార్పల ఎంపీటీసీ 1 అభ్యర్థి నార్పల స్వాతిలతారెడ్డి (ఎంపీపీ క్యాండిడేట్) తెలిపారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాను. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. ప్రజలందరూ తమతో పాటు మిగిలిన ఎంపీటీసీ వైఎస్ఆర్సిపి అభ్యర్థులను మరియు జెడ్పిటిసి అభ్యర్థిని ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను మనస్ఫూర్తిగా చేతులు జోడించి అభ్యర్థిస్తున్నానని తెలిపారు.

బీఎస్పీ అభ్యర్థి ఇంటింటా ప్రచారం



నార్పల, నవంబర్ 3 మనం న్యూస్: స్థానిక స్వపరిపాలన సంస్థాగత ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరపున నార్పల మండల జెడ్పిటిసి అభ్యర్థిగా తాము (అమ్మిలి భాగ్యలక్ష్మి) పోటీ చేస్తున్నానని, ఈ ఎన్నికల సమరంలో తమ పార్టీ గుర్తు అయిన ఏనుగు గుర్తుకు ఓటర్లు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అమ్మిలి భాగ్యలక్ష్మి కోరారు. మండలంలో అభివృద్ధి కొరత చాలా ఉందని మండల వ్యాప్తంగా డ్రైనేజీ సమస్య, వీధి దీపాల సమస్య, ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాల లోటు ఎంతో ఉందని అంతేకాకుండా పలు రంగాలలో అభివృద్ధి లోటు కనిపిస్తుందని తెలిపారు. మండల అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలంటే తమ పార్టీ గుర్తు అయిన ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిక



ఓబుల దేవర చెరువు నవంబర్ 3 మనం న్యూస్: ఓబులదేవర చెరువు మండల పరిధిలోని తిప్పేపల్లి పంచాయతీ జెరుకుంటపల్లికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మంగళవారం మాజీ జడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు పార్టీలేకి చేరిన వారిలో ఎం ఆదినారాయణ, మల్లెల రవి, వి గంగాద్రి, కే నరసింహులు , అస్లాం, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర సహకార సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బుద్దల ప్రవీణగోపీనాథ్ రెడ్డి,నాయకులు, సతీష్, నారాయణస్వామి, హరిబాబు, మహేశ్వర్ రెడ్డి.ఉత్తప్ప, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమానికి ఓటేయండి.. జగన్ పాలనకు జైకొట్టండి

- గడపగడపకూ వైఎస్సార్‌సీపీ ప్రచార జోరు.. ఆరిఫా, కృష్ణవేణి గెలుపే లక్ష్యంగా ముందుకు!

గోరంట్ల నవంబర్ 3 మనం న్యూస్: ఎన్నికల ప్రచారానికి తెరపడుతున్న వేళ మందలపల్లి పంచాయతీ పరిధిలో వైఎస్సార్‌సీపీ ప్రచార హోరు మరింత ఊపందుకుంది. చివరి రోజు కరావులపల్లిలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలుసుకున్నారు. గత రెండు మూడు రోజులుగా మందలపల్లి పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల మద్దతు కూడగట్టిన నాయకులు, చివరి రోజు కరావులపల్లిలో ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగారు. ప్రతి ఇంటి గడప తొక్కుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరించిన నాయకులు.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, పేదలకు అందించిన ఆర్థిక ప్రయోజనాలు, ప్రజలకు ఇచ్చిన హామీలను వివరించారు. నాడు సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధి చేకూరిందని గుర్తుచేస్తూ, ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిన పాలనకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగలో తొక్కిందని విమర్శించారు. హామీల అమలులో విఫలమైనప్పటికీ ఇప్పుడు అభివృద్ధి చేశామని చెబుతూ మరోసారి ఓట్ల కోసం ప్రజల ముందుకు వస్తోందని ఆరోపించారు. మాటలకు, వాస్తవ పరిస్థితులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని, ఎలాంటి ప్రలోభాలకు, మాయమాటలకు మోసపోకుండా గత పాలనను, ప్రస్తుత పాలనను బేరీజు వేసుకుని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, ప్రజలకు మేలు జరగాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మందలపల్లి జడ్పీటీసీ అభ్యర్థి ఆరిఫాకు, ఎంపీటీసీ అభ్యర్థి పి.యం. కృష్ణవేణికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కందికుంట నాయకత్వంపై కూటమి నేతల హర్షం

నంబుల పూలకుంట నవంబర్ 3 మనం న్యూస్: కదిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి షేక్ ఆర్షియా చైర్‌పర్సన్‌గా విజయం సాధించడంతో ఎన్.పి.కుంట మండల కేంద్రంలో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దండే రవి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శిరోధార్యమని, అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కడుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషికి ఈ విజయం నిదర్శనమని కొనియాడారు. ఇదే ప్రజాభిమానం రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ప్రతిఫలిస్తుందని, అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలు మంచి నిర్ణయం తీసుకుని కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతే తమ విజయానికి అసలైన బలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామానుజులు, రవి, భాష, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారా.. ఎన్నికల వేళ అధికార దర్పమా?

-నామినేషన్ పత్రాలు చించివేత నుంచి అక్రమ కేసుల వరకు.. కూటమి నేతల తీరుపై ఉషశ్రీచరణ్ నిప్పులు

-బెదిరింపులకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు భయపడవు.. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం

-పోలీసుల వ్యవహారశైలి నిష్పక్షపాతంగా ఉండాలి.. ఎస్పీ, కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

గోరంట్ల నవంబర్ 3 మనం న్యూస్ : ఎన్నికల్లో ప్రజల తీర్పు కోరాల్సిన రాజకీయ పార్టీలు ప్రత్యర్థులను భయపెట్టడం, నామినేషన్లను అడ్డుకోవడం, అక్రమ కేసులతో వేధించడం వంటి చర్యలకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ విమర్శించారు. ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలవాల్సింది పోయి, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రత్యర్థులను భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. గోరంట్ల మండల కేంద్రంలోని రెడ్డిచెరువుపల్లి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ జడ్పీటీసీ అభ్యర్థి ఆరిఫా, ఎంపీటీసీ అభ్యర్థి వద్దే ఆనంద్‌కు మద్దతుగా మంగళవారం ఆమె విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి కూటమి నాయకులు, వారి అనుచరులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ వ్యవహారాలు జాతీయ మీడియా దృష్టికి వెళ్లి ఢిల్లీ స్థాయిలోనూ చర్చకు రావడం రాష్ట్రంలో ఎన్నికల పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. గోరంట్ల మండలంలో మంత్రి సవితమ్మ అనుచరుడిగా చెప్పబడుతున్న సుబ్బారెడ్డి ఎంపీటీసీగా పోటీ చేస్తున్న మహిళ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వద్దే లాక్కొని చించివేశారన్న ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. రెడ్డిచెరువుపల్లి ఎంపీటీసీ అభ్యర్థి బైక్ ర్యాలీ నిర్వహించారనే కారణంతో కేసులు నమోదు చేసి రెండు రోజులపాటు పోలీస్ స్టేషన్‌లో ఉంచారని ఆరోపించారు. అదే విధంగా టీడీపీ నాయకులు కూడా ర్యాలీలు నిర్వహించినప్పటికీ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని పోలీసులను నిలదీశారు. ఎన్నికల బరిలో ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులను బైండోవర్ పేరుతో భయపెట్టడం, ఒకవైపు మాత్రమే చట్టాన్ని ప్రయోగించడం సరైన పద్ధతి కాదన్నారు. పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా కాకుండా ఇరు పార్టీలకు సమానంగా వ్యవహరించాలని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన రక్షక భటులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని హితవు పలికారు.

ఇదే కాకుండా గోరంట్లలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఇళ్ల వద్ద టీడీపీ శ్రేణులు మద్యం సంచులు ఉంచి, వారిపై అక్రమ కేసులు బనాయించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు కూడా ఉన్నాయని, అయితే అప్రమత్తమైన తమ



నాయకులు వాటిని అక్కడి నుంచి తొలగించడంతో కుట్ర విఫలమైందని పేర్కొన్నారు. ఈ సంఘటనలపై ఎస్పీ, డీఎస్పీలకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.స్థానికంగా ఇన్ని ఘటనలు జరుగుతున్నా తాము ఎలాంటి దౌర్జన్యాలకు పాల్పడలేదని, నామినేషన్ పత్రాలు చించలేదని మంత్రి చెప్పడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని, ఇలాంటి బెదిరింపులు కొనసాగితే ఎన్నికల అధికారులు, ఎస్పీ, జిల్లా కలెక్టర్ దృష్టికి ఆధారాలతో సహా తీసుకెళ్తామని హెచ్చరించారు.అధికారం ఉందని అడ్డగోలుగా వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఎన్ని ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనా జగనన్న సైన్యం వెనక్కి తగ్గబోదని ఉషశ్రీచరణ్ స్పష్టం చేశారు. ఎన్నికల వేళ జరుగుతున్న ప్రతి పరిణామాన్ని ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు ఓటు ద్వారా తగిన సమాధానం చెబుతారని ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు.





కదిరిలో విజయడంకా మోగించిన టీడీపీ

- కదిరి మున్సిపాలిటీ చైర్మన్ గా షేక్ అర్షియాభాను

- క్రాస్ ఓటింగ్ తో తడబడి లేచిన టీడీపీ జెండా

కదిరి, నవంబర్03మనంన్యూస్: స్థానిక కదిరి మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ మంగళవారం పట్టణంలోని బాలికల కళాశాలలో అత్యంత పగడ్బందీ పహారా నడుమ కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. కదిరి మున్సిపాలిటీలోని 44వార్డులు కు గాను అధికార కూటమి ప్రభుత్వం 27 వార్డు మెంబర్లు గెలుచుకున్నారు. అదేవిధంగా ప్రతిపక్ష పార్టీ వైసీపీ పార్టీ 17మంది వార్డు మెంబర్లు గెలుపొందడం విశేషం. ముక్యంగా వార్డులు తెలుగుదేశం పార్టీకి ఎక్కువ వచ్చిన చైర్మన్ ఎన్నికల కౌంటింగ్ మాత్రం నువ్వా నేనా అని దొమ్ములు ఆడుతూ చివరకు టీడీపీ చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియాభాను 905ఓట్ల మెజారిటీతో గెలుపొందరు. .చైర్మన్ అభ్యర్థి షేక్ అర్షియా భాను మాట్లాడుతూ:-పుర ప్రజలు స్థానిక టీడీపీ ఎమ్మెల్యే కందికుంటవెంకట ప్రసాద్ నాయకత్వాన్ని బలపరుస్తూ,మమల్ని నమ్మి గెలిపించినదుకు పట్టణ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు ఈ తెలియచేసారు.అదేవిదంగా పట్టణ అభివృద్ధి మా అజెండా అని అన్ని వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ:- నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆశీర్వాదంతో కదిరి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, గెలిచిన కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. పటిష్ట బందోబస్తును కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి, టౌన్ సీఐ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ అందరూ కలిసి పటిష్ట బందోబస్త్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఆవుల కళావతి, కదిరి, తనకళు ,గాండ్లపెంట తహసీల్దార్ లు పాల్గొన్నారు.

ఇంటింటా ఫ్యాన్ ప్రచార జోరు.



నంబుల పూలకుంట నవంబర్ 3 మనం న్యూస్: ప్రతి గడపకు చేరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు.. ఓటర్ల మద్దతే లక్ష్యంగా ముందడుగుఎన్.పి.కుంట మండల పరిధిలోని పి.కొత్తపల్లి, పెదబల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు బాలకృష్ణ నాయుడు హరీష్ రెడ్డి, బృందాలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాయి. ప్రతి ఇంటికి, ప్రతి వీధికి చేరుకుంటూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. “అక్కలారా.. అన్నలారా.. తమ్ముళ్లారా.. ఫ్యాన్ గుర్తుకే మన ఓటు” అంటూ నినాదాలతో ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూపురం మున్సిపాలిటీలో టీడీపీ ఘన విజయం

- హిందూపురం మున్సిపాలిటీలో టీడీపీ ఘన విజయం

- 21,172 ఓట్ల భారీ మెజార్టీతో చైర్మన్ పీఠం కైవసం చేసుకున్న పి.ఎన్. మంజునాథ్

52 వార్డుల్లో కూటమి హవా.. టీడీపీ అత్యధిక స్థానాల్లో విజయం



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 03.

ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తించిన ాటుకుంది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎన్డీఏ కూటమి అభ్యర్థి పి.ఎన్. మంజునాథ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాజియాపై ఏకంగా 21,172 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ విజయంతో హిందూపురం మున్సిపాలిటీలో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.



మున్సిపాలిటీలో మొత్తం 52 వార్డులకు ఎన్నికలు నిర్వహించగా, ఎన్నికల ప్రక్రియకు ముందుగానే టీడీపీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన వార్డులకు జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం హిందూపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉత్కంఠభరితంగా సాగింది. రౌండ్ల వారీగా వెలువడిన ఫలితాల్లో టీడీపీ అభ్యర్థులు అత్యధిక వార్డుల్లో విజయం సాధించి మున్సిపాలిటీలో తమ బలాన్ని నిరూపించుకున్నారు.

పార్టీ వారీగా వార్డుల ఫలితాలు

వార్డుల వారీగా అందిన ఫలితాల ప్రకారం తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. జనసేన, బీజేపీ అభ్యర్థులు కూడా పలు వార్డుల్లో విజయాలు సాధించగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొన్ని వార్డులకే పరిమితమైంది. స్వతంత్ర అభ్యర్థులు సైతం రెండు వార్డుల్లో విజయం సాధించారు.

వార్డుల వారీగా విజేతల వివరాలు

తెలుగుదేశం పార్టీ (ఙ్ఞా): 2, 3, 4, 5, 8, 10, 14, 15, 20, 25, 26, 27, 28, 29, 30, 32, 33, 35, 37, 38, 42, 44, 45, 46, 48, 49, 50, 51వ వార్డులు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (ూ=ఙ్ఞా): 6, 9, 12, 19, 21, 22, 23, 34, 36, 41, 43వ వార్డులు.

జనసేన పార్టీ (ఙ్ఞా): 1, 24, 31, 47, 52వ వార్డులు.

భారతీయ జనతా పార్టీ (ఢీఙ్ఞా): 13, 16, 17, 39వ వార్డులు.

స్వతంత్ర అభ్యర్థులు (×చీణ): 18, 40వ వార్డులు.

ఏకగ్రీవం: 7, 11వ వార్డులు.

టీడీపీ శ్రేణుల్లో సంబరాలు

మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ సాధించిన ఘన విజయం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. చైర్మన్ అభ్యర్థి పి.ఎన్. మంజునాథ్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో పాటు, అత్యధిక వార్డుల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ప్రచార సమయంలో కూటమి నేతలు చేసిన ప్రచారం, స్థానిక నాయకులు, కార్యకర్తల కృషి విజయానికి దోహదపడినట్లు పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. మొత్తంగా హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ తన ఆధిపత్యాన్ని చాటుకుంటూ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంది. భారీ మెజార్టీతో మంజునాథ్ విజయం సాధించడం, కూటమి అభ్యర్థులు అత్యధిక వార్డుల్లో గెలుపొందడం హిందూపురం రాజకీయాల్లో కీలక పరిణామంగా నిలిచింది.



25వ వార్డులో టీడీపీ అభ్యర్థి ఎండీఎస్ ఇందాద్ ఘన విజయం

– 898 ఓట్ల భారీ మెజారిటీతో కౌన్సిలర్‌గా గెలుపు



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 03.
హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో 25వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎండీఎస్ ఇందాద్ ఘన విజయం సాధించారు. తన ప్రత్యర్థులపై ఏకంగా 898 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. వార్డు ప్రజల ఆదరాభిమానాలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమష్టి కృషితో ఈ విజయాన్ని అందుకున్నారు.ఎన్నికల ప్రచారం నుంచి పోలింగ్ వరకు పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయగా, ఓటర్లు టీడీపీ అభ్యర్థి ఇందాద్‌కు తమ మద్దతు ప్రకటించారు. భారీ మెజారిటీతో ఆయన విజయం సాధించడంతో 25వ వార్డులో టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.విజయం అనంతరం ఎండీఎస్ ఇందాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, ఓటు వేసి అఖండ విజయాన్ని అందించిన 25వ వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం తన ఒక్కడిదే కాదని, తనకు అండగా నిలిచిన ప్రతి ఓటరు, కుటుంబం, పార్టీ నాయకుడు, కార్యకర్త విజయమని పేర్కొన్నారు. వార్డు ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. 25వ వార్డు అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.తన గెలుపు కోసం కష్టపడి పనిచేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెయ్యి ఓట్ల భారీ మెజారిటీతో సాధించిన ఈ విజయం 25వ వార్డులో టీడీపీకి ప్రజల్లో ఉన్న ఆదరణకు నిదర్శనంగా నిలిచింది.

కూటమి జెడ్పీటీసీ ఎంపిటిసి అభ్యర్థిలును గెలిపించండి...



కుందుర్పి నవంబర్ 3 మనం న్యూస్ : ఈనెల 5న జరిగే స్థానిక సంస్థలు జెడ్పీటీసీ ఎంపిటిసి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టిడిపి కూటమి జెడ్పీటీసీ ఎంపిటిసి అభ్యర్థిలును గెలిపించండి అని మండల టిడిపి అధ్యక్షుడు,జి, ధనుంజయ,మరదలు ,కుందుర్పి మండల టిడిపి జెడ్ పిటిసి అభ్యర్థిగా జి,యల్,ప్రభావతి ఓటరు ప్రజలను కోరారు.మంగళ వారం స్థానిక రామస్వామి ఆలయం నుండి కుందుర్పి ప్రదాన వీదులు గుండా కెమెరా బ్యాంక్ వరకు ప్రచారం ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి కళ్యాణ దుర్గం టిడిపి ఇన్చార్జి, దేవినేని, ధర్మతేజ అన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తప్పట్లు మెదుకు డిజె సౌండు సిస్టమ్ కు గేయాలుకు అనుగుణంగా కార్యకర్తలు నృత్యాల ప్రదర్శన చేయడం చూపర్లను విశేషంగా ఆకట్టుకుంది.మండలంలోని టిడిపి కూటమి 15ఎంపిటిసి సభ్యులను , జెడ్పీటీసీ అభ్యర్థి లును ఓటరు దేవుళ్ళు తప్పకుండా సైకిల్ గుర్తుకు మి అమూల్యమైన ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని వారు కరపత్రాలును ప్రజలకు పంపిణీ చేసి నమస్కరించి మి ఓటు మాకు వేయాలని కోరారు. తేదేపాతోనే అభివృద్ధి సాధ్యమని, ఆదిశగా కూటమీ అభ్యర్థులును గెలిపించాలని కోరారు. మండలాబివృద్ధికి కృషి చేస్తామని నాయకులు కార్యకర్తలు తెలిపారు. నేటితో మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలకు ప్రచారంకు తెర పడింది. ఈనెల నవంబర్ 5న గురువారం ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.ఈనెల 7న ఎన్నకల గెలుపు ఓటములు ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.



ఇంటి ఇంటి ప్రచారంలో దూసుకెళ్తున్న కూలుకుంటపల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి



ఆమడగూరు నవంబర్ 3 మనం న్యూస్
మండలం పూలు కుంటపల్లి గ్రామపంచాయతీ పోలుకుంటపల్లి గ్రామవాసి ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చెవలనంజప్ప కూలుకుంటపల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థిగా పార్టీ తరపున పోటీ చేసి జనసమూహంతో ప్రజల ఆదరణతో అక్క చెల్లెమ్మలతో యువకులతో పెద్ద ఎత్తున ప్రచారంలో దూసుకు వెళుతూ దాదాపు 350 మంది జనంతో 30 ఆటలతో 40 బైకులతో నాలుగు సుమోలతో పెద్ద ఎత్తున మహిళా లోకంతో ప్రజల అండదండలతో పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తలను కలుపుకొని ప్రచారంలో దూసుకు వెళ్తున్న కూలుకుంటపల్లి టిడిపి అభ్యర్థి సేవలనందప్ప మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో పని చేస్తున్నాను పార్టీ నన్ను గుర్తించి నా సేవను గుర్తించి పార్టీకి పడిన శ్రమ రుత కాకుండా ప్రజల మద్దతుతో తెలుగుదేశం పార్టీలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా పని చేస్తున్నాను అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పూలుకుంటపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా పార్టీ నన్ను గుర్తించగా పార్టీ కోసం సేవ చేసిన నంజపను ఎంపిటిసిగా అభ్యర్థిగా ఎన్నుకుందామని నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధిష్టానం నా పైన ఉన్న నమ్మకాన్ని కాపాడుకోవాలని పార్టీకి అఖండ మెజార్టీ మెజార్టీతో గెలిపిస్తాడని పూలుకుంటపల్లి ఎంపీటీసీ అభ్యర్థి నంజప్ప అయితే పార్టీని గెలిపించి అభ్యర్థిగా గెలుచుకొని ఎంపిటిసి కైవసం చేసుకుంటారని పార్టీ అధిష్టానం నిర్ణయించింది అందుకు ప్రతిఫలంగా కూలుకుంటపల్లి టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారంలో నాకు సహకరించిన నా తోటి మిత్రులకు శ్రేయోభిలాషులకు నా అనుచరులకు సహచరులకు శిరస్సు వంచి నమస్కరించి వేడుకుంటున్న విన్నపం మీ అమూల్యమైన ఓటు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు కూల్ కొండపల్లి కూటమి నాయకులు ప్రజలు యువకులు మహిళలు అందరూ నన్ను దీవించి ఎంపిటిసి అభ్యర్థిగా గెలిపిస్తారని కోరుకుంటున్నాను అదేవిధంగా పూలుకుంటపల్లి కూటమి నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో అమడుగురు మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోటని ఆనాడు ఎన్టీఆర్ పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు తిరుగులేని నాయకత్వం మండలంలోని ఉన్నదని అలాంటి నాయకత్వాన్ని పుట్టపర్తి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సింధూర మేడంకే దక్కుతాదని తెలుగుదేశం పార్టీ రెండున్నర సంవత్సరం పూర్తి కావస్తోంది కోటను ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ 6పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ అయితే నేమి శ్రీ శక్తి ఫ్రీ బస్ మహిళలకు అయితే నేమి. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అయితేనేమి అవ్వ తాతలకు పెన్షన్లు అయితే నేమి మండల వ్యాప్తంగా సిసి రోడ్లు అయితేనేమి స్కూల్ బిల్డింగ్స్ అయితే నేమి కాంపౌండ్ వాల్తైతేనేమి వీధిలైట్లు అయితే నేమి డ్రైనేజ్ కలవలైతే మండల వ్యాప్తంగా మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టిన తెలుగుదేశం పార్టీ ని మండల వ్యాప్తంగా 8 ఎంపీటీసీలు ఒక జడ్పీటీసీ కచ్చితంగా అఖండ మెజార్టీతో మండల ప్రజలు నాయకులు కార్యకర్తలు గెలిపిస్తారని మండల నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో పూలుకుంటపల్లి టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి చెవలనంజప్ప ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షులు దూరగుట్టపల్లి యనమల గంగులప్ప ఫీల్డ్ అసిస్టెంట్ శీన శంకర్ నాయక్ కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రజల తీర్పు అపురూపం ఇది కూటమి ప్రభుత్వ విజయం

– ఎమ్మెల్యే అమిలినేని
– మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బుట్ట లక్ష్మి 11576 ఓట్లతో విజయం
– కూటమి 28 కౌన్సిలర్లు ఘన విజయం
– చైర్మన్ బుట్టా లక్ష్మీ ఎమ్మెల్యే అమిలినేని నీ గజమాలతో సన్మానించిన నాయకులు కార్యకర్తలు



కళ్యాణదుర్గం నవంబర్ 03
మనం న్యూస్ : మున్సిపాలిటీ ఎన్నికల లో కూటమి తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడంతో 28 మంది కౌన్సిలర్ అభ్యర్థులు చైర్మన్ అభ్యర్థి బుట్ట లక్ష్మి లెక్కింపు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి ప్రజలు స్థానిక సంస్థ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా కూటమి అభ్యర్థులను పిలిపించారు అన్నారు. మరల సాయిబాబా గుడి వద్ద నుండి చైర్మన్ అభ్యర్థి బుట్ట లక్ష్మి ఇంటి ఇంటి వద్దకు చేరుకోగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కు చైర్మన్ అభ్యర్థి బుట్ట లక్ష్మి కి గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి విజయానికి కారణం వైకాపా పార్టీని రామన్న రోజుల్లో భూస్థాపితం చేయడమే అన్నారు. ముఖ్యంగా ఎక్కడ అభివృద్ధి పనులు చూసి ప్రజలు ఓటు వేయడంతో మున్సిపాలిటీ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి 28 సీట్లు ఘనవిజయం సాధించాం అని తెలిపారు.

బైక్ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం!

– అదుపుతప్పి రోడ్డుపై పడిన ద్విచక్ర వాహనం.. హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు
– గోరంట్లలో ప్రథమ చికిత్స.. మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలింపు

గోరంట్ల, నవంబర్ 3, మనం న్యూస్: రోడ్డుపై జరిగిన ప్రమాదం ఓ యువకుడిని ప్రాణాపాయ స్థితికి చేర్చింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో అదుపుతప్పి కిందపడటంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన గోరంట్ల మండలంలో ఆందోళనకు గురిచేసింది. వివరాల్లోకి వెళితే.. గోరంట్ల మండలం కాగానిపల్లి గ్రామానికి చెందిన హృతిక్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. ఈ ఘటనలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబసభ్యులు అతడిని గోరంట్లకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తీసుకెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. యువకుడి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు

కుక్క అడ్డురావడంతో అదుపుతప్పిన బైక్.. డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి!

– రెడ్డిచెరువు కట్ట వద్ద అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం.. చికిత్స పొందుతూ మృత్యువాత
– కుటుంబానికి తీరని విషాదం.. భార్య, కుమారుడిని అనాథలుగా వదిలి వెళ్లిన వెంకటేష్

గోరంట్ల, నవంబర్ 3, మనం న్యూస్: రోడ్డుపై అనుకోకుండా ఎదురైన ఓ కుక్క.. ద్విచక్ర వాహనదారుడి ప్రాణాలను బలిగొంది. క్షణకాలం జరిగిన ప్రమాదం ఓ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది. స్వగ్రామం నుంచి తిరిగి వస్తున్న వ్యక్తి మృత్యుఒడికి చేరిన ఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది.ంట్ల పట్టణంలో నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి తన స్వగ్రామానికి వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై గోరంట్లకు వస్తుండగా రెడ్డిచెరువు కట్ట సమీపంలో అకస్మాత్తుగా కుక్క అడ్డుగా వచ్చింది. దీంతో వాహనం అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టాడు.
ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకటేష్‌ను వెంటనే గోరంట్లకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి అకాల మరణంతో విషాదం నెలకొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పాలెం సుధాకర్ చొరవతో టీడీపీలోకి 20 కుటుంబాలు

- పరిటాల శ్రీరామ్ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు



నల్లచెరువు నవంబర్ 03 మనం న్యూస్: స్థానిక ఎన్నికల ప్రచార వేళ నల్లచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీకి మద్దతు పెరుగుతోంది. గత నాలుగు రోజులుగా సాగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలానికి చెందిన రియల్ ఎస్టేట్ బిల్డర్ పాలెం సుధాకర్ తన సొంత వనరులు, శ్రమను వెచ్చిస్తూ పార్టీ విజయమే లక్ష్యంగా చురుకుగా పనిచేశారు.ఈ క్రమంలో ఆయన చేసిన ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని గాజెఖాన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.

మంగళవారం ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. పాలెం సుధాకర్‌తో పాటు ఖాదర్ బాషా ఈ కుటుంబాలు టీడీపీలో చేరేందుకు కీలకంగా కృషి చేశారు. పార్టీ పట్ల తమకున్న నిబద్ధతను చాటుకుంటూ గ్రామస్థులను సమన్వయం చేసి, వారిని తెలుగుదేశం పార్టీ వైపు తీసుకురావడంలో పాలెం సుధాకర్ ప్రత్యేక చొరవ చూపారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాలకు స్వాగతం పలికి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల వేళ ఒకవైపు పార్టీ అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ప్రచారంలో దూసుకెళ్తుండగా, మరోవైపు పాలెం సుధాకర్ వంటి నాయకులు క్షేత్రస్థాయిలో చేస్తున్న ప్రయత్నాలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ఎన్నికల ప్రచారం చివరి రోజున గాజెఖాన్ పల్లి నుంచి సుమారు 20 కుటుంబాలు టీడీపీలో చేరడం మండల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ కోసం వ్యక్తిగతంగా శ్రమిస్తూ, గ్రామస్థులను సమన్వయం చేసి ఈ చేరికలకు కృషి చేసిన పాలెం సుధాకర్, ఖాదర్ బాషాల పాత్రను పార్టీ శ్రేణులు అభినందించాయి.

తెలుగు దేశం హవా.. గుంతకల్లు మున్సిపాలిటీ కైవసం

- 26 వార్డుల్లో టీడీపీ ఘన విజయం
-చైర్మన్‌గా రామగౌని యశోద గౌడ్
-- వైఎస్ఆర్‌సీపీకి 14 స్థానాలు
- 6,557 ఓట్ల ఆధిక్యంతో పసుపు జెండా జోరు





గుంతకల్లు నవంబర్ 3 మనం న్యూస్ : గుంతకల్లు మున్సిపల్ ఎన్నికల సమరంలో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగించింది. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 48 వార్డులకు గాను ఏకంగా 26 వార్డులను కైవసం చేసుకుని ప్రత్యర్థులకు సవాల్ విసురుతూ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఫలితాలు వెలువడగానే మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని సైతం టీడీపీ తన ఖాతాలో వేసుకుంది. పార్టీ తరఫున చైర్మన్ బరిలో నిలిచిన రామగౌని యశోద గౌడ్ ఘన విజయం సాధించడంతో గుంతకల్లు పురపాలక పీఠంపై పసుపు జెండా రెపరెపలాడింది.

మున్సిపల్ ఎన్నికల సహాయ అధికారి లక్ష్మీదేవి తెలిపిన వివరాలు: తెలుగుదేశం పార్టీ : 26 వార్డులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ : 14 వార్డులు,స్వతంత్రులు:6 వార్డులు,భారతీయ జనతా పార్టీ: 1 వార్డు,కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా: 1 వార్డు కైవసం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆరంభం నుంచే స్పష్టమైన ఆధిక్యం కనబరిచిన టీడీపీ 26 వార్డులతో ప్రథమ స్థానంలో నిలవగా, వైఎస్ఆర్‌సీపీ 14 వార్డులకే పరిమితమై రెండో స్థానానికి దిగజారింది. ఇక ఈ ఎన్నికల్లో ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు గెలుపొంది సంచలనం సృష్టించగా, బీజేపీ, సీపీఐ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు.కేవలం గెలిచిన స్థానాల్లోనే కాకుండా పోలైన మొత్తం ఓట్ల లెక్కింపులోనూ టీడీపీ తన రాజకీయ బలనిరూపణ చేసుకుంది. చైర్మన్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపులో టీడీపీకి 36,127 ఓట్లు రాగా, ప్రధాన ప్రత్యర్థి వైఎస్ఆర్‌సీపీ 29,570 ఓట్లతో సరిపెట్టుకుంది. దీంతో టీడీపీ అభ్యర్థి రామగౌని యశోద గౌడ్ 6,557 ఓట్ల భారీ ఆధిక్యంతో ప్రత్యర్థిపై విజయభేరి మోగించారు. ఇదే పోటీలో కాంగ్రెస్ పార్టీకి 2,326 ఓట్లు, బీఎస్పీకి 308 ఓట్లు పోలయ్యాయి.మున్సిపాలిటీపై స్పష్టమైన ఆధిక్యంతో పాటు చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం మిన్నంటింది. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ విజయయోత్సవాలు జరుపుకున్నారు. రామగౌని యశోద గౌడ్ త్వరలోనే చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనుండటంతో, నిర్లక్ష్యానికి గురైన గుంతకల్లు పట్టణాభివృద్ధికి మళ్లీ మంచి రోజులు వస్తాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంటి బిడ్డగా ఒక అవకాశం ఇవ్వండి సేవకుడిగా మీ ముందుంటా

- అమడగూరుఎంపీటీసీ అభ్యర్థి నర్సింహులు ని గెలిపించండి.. మాజీ జెడ్పీటిసి పురుషోత్తం రెడ్డి పిలుపు
- అమడగూరు.లో ఇంటింటా ప్రచారం.. జడ్పీటీసీ అభ్యర్థి జి నిర్మలమ్మ.ఎంపీటీసీ అభ్యర్థి జి నరసింహులుకి మద్దతుగా విజ్ఞప్తి



అమడగూరు నవంబర్.3.మనం న్యూస్: అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు గుప్పించి, గద్దెనెక్కిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను వంచించిన కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని మాజీ జెడ్పిటిసి పురుషోత్తం రెడ్డి. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటర్లు అండగా నిలవాలని కోరారు. అమడగూరు మండల జడ్పీటీసీ జి నిర్మలమ్మ. అభ్యర్థి ఎంపీటీసీ అభ్యర్థి గడ్డం నరసింహులు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మండల కేంద్రంలో.అమడగూరు ఎంపీటీసీ స్థానం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం నరసింహులు.తన ఎన్నికల ప్రచారాన్ని అమడగూరు పంచాయతీ లోని అమడగూరు మండల కేంద్రంలో అమడగూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారా .మాజీ జెడ్పిటిసి పురుషోత్తం రెడ్డి శివ శంకర్ రెడ్డి శేషురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా ఆమడగూరు గ్రామపంచాయతీలో ఆమడగురు పరిధిలో.పుట్ల వాండ్లపల్లి.గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకున్నారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన ప్రయోజనాలను వివరిస్తూ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అమడగూరు ఎంపీటీసీ అభ్యర్థి నరసింహులు.ని గెలిపించడంతో పాటు, ఆమడగూరు మండల జడ్పీటీసీ అభ్యర్థి జి నిర్మలమ్మ. కూడా ఫ్యాన్ గుర్తుపై గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశీస్సులతో, మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట.శ్రీధర్ రెడ్డిఅండతో బరిలో నిలిచిన నరసింహులు.కి ప్రజలు మద్దతుగా నిలవాలని పార్టీ శ్రేణులు కోరాయి. ఆమడగూరు .గ్రామానికి ఎంపీటీసీ అభ్యర్థి నరసింహులు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి విజయాన్ని అందించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పురుషోత్తం రెడ్డి మాజీ జడ్పిటిసి ఉమాదేవి.శేషురెడ్డి.ఎస్ పాలు హరి రెడ్డి.సుధాకర్ రాజు ఆదినారాయణ కేశవ మణికంఠ ప్రతాపు బాబ్జాను శ్రీకాంత్ హనుమంతు గంగాద్రి పెద్దన్న వెంకటరమణ నారాయణ స్వామి జనార్ధన కె.వి రమణ నంజుండు నాగరాజు కుల్లాయప్ప పాండురాజు మూర్తి నాగేంద్ర. గోపి బాబు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.